## వైఎస్ జగన్‌ను కలసిన మహర్షి వాల్మీకి సేవాదళ్ జిల్లా కార్యదర్శి దత్త పవన్

అనంతపురం రూరల్, మార్చి 11 ప్రభాతవార్త


వైయస్ జగన్మోహన్ రెడ్డికి మహర్షి వాల్మీకి చిత్రపటాన్ని అందజేస్తున్న దత్త పవన్

తాడేపల్లి నివాసంలో వైఎస్ఆర్సిపి అధినేత, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మహర్షి వాల్మీకి సేవాదళ్అనంతపురం జిల్లా కార్యదర్శి దత్త పవన్ మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు మహర్షి వాల్మీకి చిత్రపటాన్ని అందచేసి ప్రస్తుత ప్రభుత్వంలో వాల్మీకులకు జరుగుతున్నటు వంటి అన్యాయాలను వివరించడముతో పాటు వాల్మీకులను ఎస్టీ పునరుద్ధరణ గురించి వైఎస్ ఆర్‌సీపీ అధ్యక్షులు, రాష్ట్ర మాజీ సి ఎం వైయస్ జగన్మోహన్ రెడ్డికి తెలియజేయడంతో అయన సాను కూలంగా స్పందించి మన ప్రభుత్వం వచ్చాక వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే దిశగా అడుగులు వేస్తామని తెలిపారని దత్త పవన్ తెలిపారు.

## పంటనమోదులో అభ్యంతరాలు ఉంటే రైతులు 14వ తేదీలోపు తెలపాలి

ఏవో వెంకట కుమార్.

అనంతపురం రూరల్, మార్చి 11 ప్రభాతవార్త


గ్రామ సభలో మాట్లాడుతున్న ఏవో వెంకటకుమార్.

మండలంలోని రైతులు పంట నమోదులో వివ రాల్లో ఏమైనా అభ్యంత రాలు ఉంటే 14వ తేదీ లోపు రాతపూర్వకంగా రైతు సేవ కేంద్ర సిబ్బంది కి తెలియజేయాలని మండల వ్యవసాయ శాఖ అధికారి వెంకట కుమార్ తెలిపారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ రబి 2025 ఈ పంట నమోదు సామాజిక తనిఖీ లో భాగంగా గ్రామసభలు ఈనెల 9వ తేదీ నుంచి 14 వ తేదీలోపు తమ రైతు సేవ కేంద్రలలో గ్రామ సభలు నిర్వహించి ఈ పంట నమోదు వివరాలను చదివి గ్రామసభలో వినిపించడం జరుగుతుందని,కాబట్టి రైతులు రబీ 2025 పంట నమోదులో ఏమైనా అభ్యంతరాలు ఉన్నచో 14వ తేదీలోపు రాతపూర్వకంగా సేవా కేంద్ర సిబ్బందికి తెలియజేస్తే మీ అభ్యంతరాలు సరి చేసి 16వ తేదీ తుది జాబితా ప్రదర్శించడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి తెలియజేశారు.సామాజిక తనిఖీ లో భాగంగా బుధవారం మండల వ్యవసాయ అధికారి ఏ.వెంకట కుమార్ ఆలమూరు గ్రామం లో పాల్గొని రైతు సేవా కేంద్ర సిబ్బంది చేత ఈ పంట నమోదు వివరాలను జాబితాను ప్రదర్శించి ఇందులో ఏమైనా అభ్యంతరాలు ఉంటే రాత పూర్వకంగా 14వ తేదీలోగా తెలియజేస్తే వాటిని 16వ తేదీ మీ అభ్యంతరాలుపరిశీలించి, జాబితా సరిచేసి తుది జాబితా రైతు సేవ కేంద్రంలో ప్రదర్శించడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి గ్రామ రైతులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్ర సిబ్బంది, విజయభాస్కర్, గ్రామ రైతులు పాల్గొన్నారు

## ఆక్రమణదారులు నుంచి మా భూమిని కాపాడండి

- జిల్లా ఎస్పీని కోరిన రైతు లక్ష్మిరెడ్డి

అనంతపురం రూరల్, మార్చి 11 ప్రభాతవార్త


అక్రమంగా నిర్మిస్తున్న షెడ్లు

ఆక్రమణదారుల నుంచి మా భూమిని కాపాడి వారి నుంచి మాకు రక్షణ కల్పించి మాకు న్యాయం చేయాలని రైతు లక్ష్మి రెడ్డి జిల్లా ఎస్పీ జగదీష్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంతపురము రూరల్ మండలం కొడిమి గ్రామ నివాసి అయిన రైతు వుల్లికంటి లక్ష్మిరెడ్డి తండ్రి బాలిరెడ్డి మాకు కొడిమి పొలములో ఖాతా నెంబరు 284, సర్వే నెంబరు 178/4ఇ1ఇ లో ఎ 2.79 సెంట్లు భూమి పూర్వము మా తాత నుంచి ఈ భూమి వుందని ఈ భూమికి 1బి అడంగలు ఉన్నదని, ఈ భూమికి ఎ.డి.సి.సి. బ్యాంకు, అనంతపురములో మార్టిగేజ్‌లోను కూడా వున్నదని, ఈ భూమి సర్వే చేయించుకునేదానికి నేను కొడిమి గ్రామం సర్వేయర్ మరియు వి.ఆర్.ఓ. సమక్షంలో చలానా కట్టినాను. చుట్టు ప్రక్కల భూముల రైతులకు నోటీసులు ఇచ్చి, సర్వేయర్ సర్వే చేయడానికి వచ్చినారు. మా ప్రక్కన సర్వే నెంబరు 178/4 ఇడి వారు డొక్కా నాగమ్మ, భర్త డొక్కా రామయ్య, వీరి కుమారులు నాగార్జున, కుళ్ళాయస్వామి, శివ మరియు మిగతవారు సర్వే చేయకుండా అడ్డుకుంటున్నారని అంతేకాక మా మీదకు దాడి చేయడానికి రావడంతో మేము 112 కు డయల్ చేసినామని పోలీసు వారు అక్కడికి వచ్చినా వారు మాత్రం మాకు సర్వేచేయించలేదని కావున తమరు మాపై దయవుంచి పై విషయమును పరిశీలించి, మాకు వారి నుంచి రక్షణ కల్పించడంతో పాటు మా భూమికి హద్దులు చేయించాలని జిల్లా ఎస్పీని కోరామని రైతు లక్ష్మిరెడ్డి తెలిపారు.

## ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ


ముస్లింలకు తోఫా పంపిణీ చేస్తున్న దృశ్యం

గుత్తి, మార్చి 11 ప్రభాతవార్త

గుత్తి పట్టణంలో బుధవారం ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ జబ్బార్ మియా మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ప్రతి ఒక్కరికి అల్లా దీవెనలు ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం పెద్ద సంఖ్యలో ముస్లింలకు నిత్యవసర వస్తువులను అందజేశారు.ఈ కాకినాడలో వెల్ఫేర్ సొసైటీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## గుత్తి లో సర్వేయర్ సస్పెన్షన్

గుత్తి, మార్చి 11 ప్రభాతవార్త

గుత్తి మండలంలోని కరడి కొండ గ్రామ సచివాలయం పరిధిలో సర్వేయర్ గా విధులు నిర్వహిస్తున్న రవికుమార్ ను విధుల నుండి సస్పెండ్ చేస్తున్నట్లు జిల్లాస్థాయి అధికారులు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన తన విధి నిర్వహణ పట్ల నిర్లక్ష్యం చేస్తున్నారని, కరిడికొండ , బాచుపల్లి గ్రామస్తులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు... విచారణ అనంతరం ఆయనను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.


రవికుమార్ ఫైల్ ఫోటో

## ఉమ్మడి వనరుల అభివృద్ధిపై మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ కార్యక్రమం



సమావేశంలో మాట్లాడుతున్న ఐటీసీ పీడీ

నల్లమాడ మార్చి 11 ప్రభాతవార్త

శ్రీ సత్య సాయి జిల్లా వ్యాప్తంగా అమలవుతున్న ఉమ్మడి వనరుల పునరుద్ధరణ, జీవ వైవిద్య పరిరక్షణ కార్యక్రమం పై బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు ఐటిసి (ఇండియన్ టొబాకో), వై డి ఓ (యూత్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్), సోషల్ యాక్టివిటీస్ ఫర్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అనుసంధానంతో ఎంపీడీవో అంజన అధ్యక్షతన వై డి ఓ పి డి కృష్ణ శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండలంలో 11 గ్రామాల్లో గుర్తించిన ఉమ్మడి వనరుల్లో 202526 సంవత్సరానికి సంబంధించి ప్రాజెక్టు రిపోర్టులో పొందుపరిచిన పనులపై సమావేశంలో చర్చించారు. వై డి ఓ టెక్నికల్ కోఆర్డినేటర్ కళ్యాణ్ పట్నాయక్, ప్రాజెక్టు కోఆర్డినేటర్ క్రాంతి లు మాట్లాడుతూ ఇప్పటివరకు మండలంలో ఉమ్మడి వనరుల నిర్వహించిన కార్యక్రమాలు ఎం ఓ యు, ఐటిస కార్యక్రమాలు, సమగ్ర సమాచారం, ప్రాజెక్టు రిపోర్టు గురించి ఉపాధి హామీ సిబ్బందికి తెలియజేశారు. ఉపాధి హామీ సిబ్బంది పాత్ర జీవనోపాధి మీద అవగాహన కల్పించారు. ఏపీవో రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి వనరుల అభివృద్ధి సందర్భంగా వై డి ఓ, ఐటీసీ వారు చేపడుతున్న కార్యక్రమాలు ఎంతో అవసరం అన్నారు. ప్రకృతిని రక్షించుకొని జీవజాతిని కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరి మీద ఉందన్నారు. ఉపాధి హామీ ద్వారా ఈ సంవత్సరం చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలు పై చర్చించామన్నారు. అదేవిధంగా ఉమ్మడి వనరులను గుర్తించిన 16 గ్రామాల్లో పూర్తి సహాయ సహకారాల్లో అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో శ్రీనివాస్ రెడ్డి, కమ్యూనిటీ ఆర్గనైజర్ విశ్వేశ్వర, ఈసీ ప్రతాపరెడ్డి, బాలమురళి, జేఈఎం శ్రీనివాస్ రెడ్డి, శివ ప్రతాప్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు విజయేంద్రప్రసాద్, సూర్య చంద్రారెడ్డి, జయరాములు, అగ్రికల్చర్, వెలుగు సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా లక్ష్మీవెంకటరమణ స్వామి కల్యాణోత్సవం


కళ్యాణోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

యల్లనూరు మార్చి11.ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కోటవీధిలో వెలసిన శ్రీ లక్ష్మీవెంకటరమణ స్వామి గ్రామోత్స వాల్లో బాగంగా బుధవారం శ్రీలక్ష్మీవెంకటరమణస్వామి కల్యాణోత్స వం కన్నుల పండువగా జరిగింది ఇందులో భాగంగా శ్రీదేవి భూదేవి సమేత లక్ష్మీవెంకటరమణస్వామి ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేకంగా అ్నలకరించి మంగళ వాయిద్యాల సుగంద పుష్పాల నడుమ వేదపండితులు కల్యాణోత్సవాన్ని శాస్త్రోక్తగా నిర్వహించారు కుప్పా వారి ఆధ్వర్యంలో స్వామి వారి కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామి వారి కళ్యాణాన్ని వీక్షించారు హాజరైన భక్తులకు అర్చకులు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఈఓ ప్రసాద్ . కుప్పా వెంకటరామయ్య అలివేలమ్మ కుటుంబ సభ్యులు నవీన్. రాజీవ్. సరస్వతి. సురేష్.విశాలాక్షి. బాలసుబ్రమణ్యం.జయలక్ష్మి.గోపాలయ్య.భక్తులు తదితరులు పాల్గొన్నారు

## గుత్తి ఆర్ఎస్ లో మహిళ అనుమానాస్పద మృతి

గుత్తి, మార్చి 11 ప్రభాతవార్త


మహిళ అనుమానస్పద స్థితిలో మరణించిన దృశ్యం.

గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని ఆర్ఎస్ నుండి చట్నేపల్లి కి వెళ్లే రహదారి సమీపంలో గుర్తుతెలియని మహిళ 40 అనుమానస్పద స్థితిలో, మరణించింది. ఈమె మరణానికి గల కారణాలు తెలియ రాలేదు.. ఈమె ఆత్మహత్యకు పాల్పడిందా,, లేదా ఎవరైనా హత్య చేశారా లేదా సహజంగా మరణించిందా అన్నది పోలీసుల దర్యాప్తులో తెలియాల్సి ఉంది. సంఘటన స్థలిని సందర్శించి ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఎవరైనా కృతిమ కొరతను సృష్టిస్తే చర్యలు తప్పవు

జాయింట్ కలెక్టర్ మోరియా భరద్వాజ

పుట్టపర్తి, మార్చి 11, ప్రభాతవార్త

ఎవరైనా వంట గ్యాస్సిలిండర్ లను బ్లాక్ లో అమ్మాలని చూసిన, కృత్రిమ కొరత సృష్టించాలని ప్రయత్నించిన వారి మీద నిత్యసర సరుకుల చట్టము 1955 ప్రకారము చర్యలు తీసుకుంటామని శ్రీ సత్య సాయి జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ హెచ్చరించారు. మద్య ప్రాచ్య సంక్షోభము వలన సిలిండర్ ల కొరత రాకుండా నిల్వలు తగినంతగా ఉండాలని, గ్యాస్ సిలిండర్ సరఫరాలో ఎటువంటి అంతరాయము లేకుండా చూసుకోవాలని గ్యాస్ ఏజన్సీ లను ఆదేశించారు. అంతేకాక పాఠశాలలో కానీ ప్రభుత్వ హాస్టలులో ఉన్న విద్యార్ధులకు భోజనముకు ఎటువంటి గ్యాస్ కొరత లేకుండా చూసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వము గ్యాస్ వినియోగదారులకు బుకింగ్ చేసుకొనే సమయము ను పెంచారు. ఒక సిలిండర్ ను 25 రోజులకి ఒకసారి మాత్రమే కొత్త సిలిండర్ కొరకు బుకింగ్ చేసుకొనే సౌకర్యము కల్పించబడిందన్నారు. సరఫరాలో ఎటువంటి అంతరాయము లేకుండా 25 రోజులకు ఒకసారి బుక్ చేసుకున్న ప్రతి ఒక్క గృహ వినియోగదారునికి సిలిండర్ ని అందించాలని తెలియచేసారు. హోటల్స్ మరియు రెస్టారెంట్స్ కు డొమెస్టిక్ సిలిండర్లను సరఫరాలు జరిగిన వారిమీద తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

## ఉపాధిహామీ 19వ విడత సామాజిక తనిఖీ

బెలుగుప్ప, మార్చి 11 ప్రభాతవార్త

బెలుగుప్ప మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం 2024-25 సంవత్సరానికి సంబంధించిన ఉపాధిహామీ సామాజిక తనిఖీలో భాగంగా జిల్లా పిడి సలీమ్‌బాషా, అదనపు అధికారి సుధాకర్‌రెడ్డి, జిల్లా నిఘా అధికారులు శ్రీనివాసులు, పర్వేజ్ బాషా, ఎంపిపి పెద్దన్న, ఎంపిడిఓ లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలో 19 పంచాయితీలకు సంబంధించిన ఉపాధి పనుల తనిఖీలో భాగంగా రూ.52,501 రికవరీ చేయాలని, 67,500 రూపాయలు ఉపాధికి సంబంధించిన టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్ల నిర్లక్ష్యం వల్ల మొత్తాన్ని కూడా చెల్లించాలని మండలంలో పని చేస్తున్న అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జిల్లా కార్యదర్శి మల్లికార్జున, పెద్ద తిప్పయ్య, మండల కన్వీనర్ సునీల్, ఆవులన్న సర్పంచు రామ్మోహన్ చౌదరి, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌టిఎస్ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉన్నత విద్యా అవకాశాలపై సదస్సు



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న వృక్షశాస్త్ర విభాగాచార్యులు రవి ప్రసాద్ రావు

కదిరి, మార్చి 11 ప్రభాతవార్త

పట్టణంలోని ఎస్ టి ఎస్ ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీవిద్య పూర్తి చేసిన విద్యార్థిని విద్యార్థులకు ఉన్నత విద్యా అవకాశాలపై బుధవారం కళాశాలలో అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ స్మిత అధ్యక్షతన జరిగిన ఈ సదస్సుకు శ్రీకృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయ వృక్షశాస్త్ర విభాగ ఆచార్యులు డాక్టర్. బోయిన రవి ప్రసాద్ రావు, జీవ రసాయన శాస్త్ర విభాగ ఆచార్యులు డాక్టర్ నరేంద్ర ముఖ్య అతిధులుగా హాజరయి ప్రసంగించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ స్మిత మాట్లాడుతూ కళాశాల విద్యార్థులందరూ శ్రీకృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయం లాంటి ఉన్నత విద్యాసంస్థల్లో పీజీకోర్సుల్లో చేరి ఉన్నత విద్య అభ్యసించి జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలనే ఆకాంక్షను వ్యక్తం చేశారు. శ్రీకృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయ వృక్షశాస్త్ర విభాగ ఆచార్యులు డాక్టర్ బోయిన రవి ప్రసాద్ రావు మాట్లాడుతూ..విశ్వవిద్యాలయ పీజీ ప్రవేశ పరీక్షలపై అవగాహన కల్పించారు విశ్వవిద్యాలయంలో విద్యార్థులకు గల వసతుల గురించి తెలియజేశారు. జీవ రసాయన శాస్త్ర విభాగ ఆచార్యులు డాక్టర్ నరేంద్ర మాట్లాడుతూ.. విశ్వవిద్యాలయం లోని అన్ని శాఖల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. సదస్సు అనంతరం ముఖ్య అతిధుల్ని కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులు శాలువా మరియు పుష్ప గుచ్ఛాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి కదిరి పట్టణంలోని ఇతర ప్రయివేట్ డిగ్రీ కళాశాలల విద్యార్థులు కూడా హాజరయ్యారు. కళాశాల అధ్యాపకులు డాక్టర్ నారాయణ స్వామి, హైదరాలీ, డాక్టర్. నరసింహాచారి, ఇతర అధ్యాపకులు మరియు కళాశాల విద్యార్థిని విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## చిన్నారి రిషిక కూచిపూడి నృత్యంలో భళా



నృత్యం చేస్తున్న చిన్నారి ఎల్.రిషికా

కదిరి, మార్చి 11 ప్రభాతవార్త

శ్రీమద్ ఖాద్రి లక్ష్మినరసింహ స్వామి ఆలయంలో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో మంగళవారం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఈ కార్యక్రమాల్లో భాగంగా పెనుకొండ తహశీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న స్వాతి కుమార్తె 9 ఏళ్ల చిన్నారి ఎల్.రిషికా ప్రదర్శించిన కూచిపూడి నృత్యం భక్తులను మంత్ర ముగ్ధులను చేసి అందరి ప్రశంసలు అందుకుంది. ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన ఈ సాంస్కృతిక కార్యక్రమంలో రిషికా అన్నపూర్ణే విశాలాక్షీ అనే భక్తి గీతానికి అనుగుణంగా కూచిపూడి నృత్యం ప్రదర్శించింది. చిన్న వయస్సులోనే అద్భుతమైన అభినయం, లయబద్ధమైన నృత్య కదలికలతో ఆమె ఇచ్చిన ప్రదర్శన భక్తులను ఆకట్టుకుంది. నృత్యం ముగిసిన వెంటనే అక్కడున్న భక్తులు చప్పట్లతో అభినందించారు. రిషికా ప్రస్తుతం పుట్టపర్తిలోని శ్రీ సాయి కృపా సంగీత నృత్య కళా నికేతన్‌లో మాస్టర్ ప్రసాద్ వద్ద కూచిపూడి నృత్యంలో శిక్షణ పొందుతోంది. గురువుల మార్గదర్శకత్వంలో సాధన చేస్తూ తన ప్రతిభను ప్రదర్శిస్తూ ముందుకు సాగుతోంది. చిన్న వయస్సులోనే ఆమె చూపుతున్న ప్రతిభ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

బ్లూ మూన్ డిగ్రీ కళాశాలలో

## ఏపీ పీజీ సెట్ 2026పై అవగాహన

కదిరి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త


యూనివర్సిటీ ప్రొఫెసర్లకు పూల బొకేను అందిస్తున్న బ్లూమూన్ విద్యార్థులు

కదిరి మున్సిపాలిటీ పరిధిలోని బ్లూ మున్ డిగ్రీ కళాశాలలో బుధ వారం ఏపీ పీజీ సెట్ 2026పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్లూ మూన్ విద్యాసంస్థల అధినేత ఎం.శివశంకర్, శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ ప్రొఫెసర్లు డాక్టర్ రవి ప్రసాద్, డాక్టర్ నరేంద్రలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉద్దేశించి వారు మాట్లాడుతూ.. ఉన్నత విద్యలో అవకాశాలు, ఏ కోర్సు చదివితే ఏ ఏ రంగాలలో రాణించవచ్చు. తదితర అంశాలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. అనంతరం ప్రొఫెసర్లు ఎస్కే యూనివర్సిటీలోని వివిధ పీజీ కోర్సులు వాటి వల్ల లాభాలు వర్సిటీలో ఉన్న మౌలిక వసతులు, ల్యాబ్‌లు, సెమినార్ హాలు తదితర వాటిపై విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు తాగునీటి సమస్యతో ఇబ్బందులు పడకుండా నీరు అందిస్తున్నాం

పంచాయతీ అభివృద్ధి అధికారి.

అనంతపురం రూరల్, మార్చి 11 ప్రభాతవార్త

అనంత రూరల్ మండలం రాజీవ్ కాలనీ పంచాయితీలో నివసించే ప్రజలు ఎవరు తాగునీటి సమస్యతో ఇబ్బందులు పడకుండా వారికి నీరు అందిస్తామని పంచాయతీ అభివృద్ధి అధికారి రాఘవేంద్రరావు తెలిపారు. బుధవారం గ్రామంలో బోరు చెడిపోవడంతో ఆ బోరుకు మరమ్మత్తు పనులను ఆయన పరిశీలిం చారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచా యితీలో ని కళాకారుల కాలనీలో బోరు చెడిపోయి ప్రజలు తాగునీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్న విషయం నా దృష్టికి రావడంతో పంచాయితీలోని ప్రజలు తాగునీటితో ఎటువంటి ఇబ్బందులు పడకుండా తగు చర్యలు తీసుకుని నీరు అందించడం జరుగు తుందని, పంచాయితీ లోని కళా కారుల కాలనీలో బోరులోని మోటార్ చెడిపోయి నీరు రాక ప్రజలు ఇబ్బందులు పడుతుండంతో ఆ బోరుకు మరమ్మత్తు పనులు చేయించి మోటారు బిగించి ప్రజ లకు తాగునీరు అందిం చడం జరుగుతుంద న్నారు. వేసవికాలంలో ప్రజలకు నీటి సమస్య తలేతకుండా తగు చర్యలు తీసుకుంటమన్నారు.


కళాకారుల కాలనీలో బోరుకు మరమ్మత్తు పనులు చేయిస్తున్న దృశ్యం

## జామియా మజీద్‌లో ఘనంగా ఇఫ్తార్ విందు


ఉపవాసదీక్షలో పాల్గొన్న ముస్లింలు

నల్లచెరువు మార్చి 11 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని జామియా మజీద్‌లో పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా కదిరి సిమ్స్ ఆసుపత్రి ఎం.డి. బాదల్ నిసార్ యాసిన్ ఖాన్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఘనంగా నిర్వహించారు. ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో హాజరై మఘ్రిబ్ నమాజ్ అనంతరం ఉపవాస విరమణ చేశారు.ఈ సందర్భంగా మండలంలోని ముస్లింలతో పాటు ఇతర మతాలకు చెందిన పలువురు కూడా పాల్గొని సామరస్యానికి నిదర్శనంగా నిలిచారు. రంజాన్ పవిత్రతను ప్రతిబింబించేలా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు భక్తి, ఆధ్యాత్మిక వాతావరణంలో సాగింది. సమాజంలో సౌహార్దాన్ని పెంపొం దించే లక్ష్యంతో ప్రతి ఏడాది రంజాన్ సందర్భంగా ఇలాంటి సేవా కార్య క్రమాలు నిర్వహిస్తూ ముస్లిం సమాజానికి అండగా నిలుస్తున్న సిమ్స్ ఆసుపత్రి ఎం.డి. బాదల్ నిసార్ యాసిన్ ఖాన్‌ను మండల ముస్లిం సోదరులు ప్రత్యేకంగా అభినందించారు.అల్లాహ్ కరుణ ఆయనపై, ఆయన కుటుంబ సభ్యులపై ఎల్ల ప్పుడూ ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ ఫెడరేషన్ ఉపా ధ్యాయులు నజీర్ అహమ్మద్, తాహిర్ వలి, ముబారక్, సుబహాన్,మండల జామియా మజీద్ ముతవల్లి అలీ సాబ్, మండల ఖాజీ అమీర్ ఖాన్, మండలంలోని ముస్లిం పెద్దలు లోటరీ మోలాలి, ముస్తఫా, శుభహాన్, టీచర్ శుభహాన్ ,యువకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా సరస్వతి పూజ


సరస్వతి పూజ నిర్వహిస్తున్న దృశ్యం

అమడగూరు, మార్చి 11 ప్రభాతవార్త

అమడగూరు మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 2025-26 విద్యాసంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఘనంగా సరస్వతీ పూజ జరుపుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణా రెడ్డి మాట్లాడుతూ త్వరలో జరగబోయే పబ్లిక్ పరీక్షల్లో ప్రతి విద్యార్థిని విద్యా ర్థులు ఒత్తిళ్లకు లోను కాకుండా అటు తల్లిదండ్రులకు ఇటు పాఠశాలకు మంచి పేరు సంపాదించాలని మంచి ఉత్తీర్ణత సాధించాలని మంచి భవిష్యత్తును పొందా లని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సూర్య నారాయణ రెడ్డి వేమనారాయణ అనితమ్మ రామాంజి ఆంజనేయులు శివశంకర రుస్నేంద్ర మునియప్ప నర్సి రెడ్డి ప్రశాంతి ఊర్మిళ ఈశ్వర్ విద్యార్థులు పాల్గొన్నారు

## ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ కార్యక్రమం


వివో లకు వ్యవసాయ పై శిక్షణ తరగతులు నిర్వహించిన ఎంపీడీవో అశోక్ కుమార్ రెడ్డి,

నల్లచెరువు మార్చి 11 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ ఆదేశాల మేరకు వివోలకు బుధవారం ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ తరగతులు నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో అశోక్ కుమార్ రెడ్డి ఏపీఎం జయంతి, పాల్గొన్నారు. ఎంపీడీవో అశోక్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం వల్ల తక్కువ పెట్టుబడులు, ఎక్కువ రోజులు నిల్వ ఉంటాయని, ప్రజలు ఇవి తినడం వల్ల ఆరోగ్యం వంతులుగా ఉంటారని. ఈ అవకాశాన్ని రైతులు ఉపయోగించుకోవాలని ఆయన అన్నారు. ఏపీఎం జయంతి మాట్లాడుతూ ఈ వ్యవసాయానికి కావలసిన వనరులను సంఘాల ద్వారా లోన్లు తీసుకోవచ్చునని రైతులు పండించిన పంటలు వద్దకే వచ్చి కొనుగోలు చేస్తారని ఆమె అన్నారు. అన్మినేటర్లు సీసీలు మొదటగా ఈ వ్యవసాయానికి. సంబంధించిన వాటిని ప్రారంభించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్ పి ఎం లు, సి సి లు, పాల్గొన్నారు.

## పన్ను వసూల్లో వేగవంతం చేయాలి

- డిప్యూటీ ఎంపీడీవో, పంచాయతీ అభివృద్ధి అధికారి.

అనంతపురం రూరల్, మార్చి 11 ప్రభాతవార్త

అనంత రూరల్ మండలం రాచానపల్లి గ్రామపంచాయతీలో పన్ను వసూలను వేగవంతం చేయాలని పన్ను వసూలు చేసే సిబ్బందికి, ఆదేశించారు. నివసించే ప్రజలు సకాలంలో ఇంటి,నీటి, ఇతర పన్నులు చెల్లించాలని డిప్యూటీ ఎంపీ డీవో వెంకట నాయుడు, రాచానపల్లి గ్రేడ్ 2పంచాయతీ అభివృద్ధి అధికారి సర్దార్ వలి కోరారు. బుధవారం గ్రామ సచివాలయంలో పన్ను వసూలు చేసే సిబ్బందితో ఆయన పంచాయతీ అభివృద్ధి అధికారితో కలిసి సమావేశం నిర్వహించి పన్ను వసూల్లో వేగవంతం చేయాలని వారికి తెలియజేశారు. అనంతరం గ్రామం లో ఇంటి పన్నులు చెల్లిం చని వారి ఇంటి వద్దకు వెళ్లి పన్ను వసూలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్ ఉన్న ఇంటి పన్నులు నీటి, ఇతర పన్నులు ఈ నెల 15 లో పు వసూలు చేయించాలని కమిషనర్, కలెక్టర్,డిపిఓ, దేశాలు ఇవ్వడం జరిగిందని వారి ఆదేశాల మేరకు గ్రామంలో ఎవరైనా ఇంకా ఇంటి పన్ను నీటి పన్ను చెల్లించని వారు ఉంటే ఈ నెల 15 లో పు చెల్లించి పంచాయతీ అభివృద్ధికి తోడ్పడాలని వారు గ్రామ ప్రజలను కోరారు. గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలన్న, గ్రామాన్ని అభివృద్ధి చేయాలన్న ప్రజలందరూ సకాలంలో పన్నులు చెల్లిస్తేనే అభివృద్ధి పనులు చేయడానికి వీలుంటుందని కావున ఇంకా ఎవరైనా ఇంటి, నీటి,ఇతర పనులు చెల్లించకపోతే తప్పకుండా చెల్లించాలని వారు కోరారు. ఈ కార్య క్రమంలో పన్ను వసూలు చేసే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


పన్నులు వసూలు చేస్తున్న దృశ్యం.

## చట్ట విరుద్ధ రవాణాపై నియంత్రణ

తాహశీల్దార్ దేవేందర్ నాయక్

నంబులపూలకుంట, మార్చి 11 ప్రభాతవార్త

మండల కేంద్రం ఎలాంటి అనుమతులు లేకుండా మట్టి తరలిస్తున్న ప్రాంతాల వద్ద ట్రాక్టర్లు అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ చెరువులు, కుంటలు, పట్టా భూములు, ప్రభుత్వ స్థలాలు ,అనుమతులు లేకుండా మట్టిని తరలించడం చట్ట రీతి నేరం. అక్రమంగా మట్టి తరలించడం వలన భూగర్భ జలాలు తగ్గి పర్యావరణానికి హాని కలుగుతుంది పట్టా భూములు హద్దులు చెరిగిపోతాయి. కొండలు గుట్టలు అక్రమణం మట్టి వల్లన కరిగిపోతే మళ్లీ నిర్మించలేము కదా కావున అక్రమ మట్టి రవాణా పై కఠిన చర్యలు ఉంటాయని ఎలాంటి అనుమతులు లేకుండా మట్టిని తరలించడం చట్టరీత నేరమని ఆయన తెలపడం జరిగింది.

# జూనియర్ మహిళల జిల్లా హాకీ జట్టు ఎంపిక పోటీలు

ధర్మవరంటౌన్ , మార్చి 11 ప్రభాతవార్త


బంధనాథం సూర్యప్రకాశ్

పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నతపాఠశాల క్రీడామైదానంలో ఈనెల 14న సాయంత్రం 4గంటలకు జూనియర్ మహిళల జిల్లా హాకీ జట్ల ఎంపిక జరుగుతుందని హాకీ ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రసిడెంట్, హాకీ సత్యసాయిజిల్లా అసోసియేషన్ సెక్రటరీ బంధనాథం సూర్యప్రకాశ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎంపిక పోటీలలో పాల్గొనే జూనియర్ క్రీడాకారులు, 01012007 తరువాత జన్మించి ఉండాలని క్రీడాకారులు తమ వెంట ఆధార్ కార్డు, బర్త్ సర్టిఫికెట్ తీసుకురావాలని ప్రకటనలో తెలిపారు.

# ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌సిప్‌కు ఎంపికైన రామగిరి విద్యార్థి

రామగిరి, మార్చి 11 ప్రభాతవార్త


ఎన్ఎంఎంఎస్‌కు స్కాలర్‌షిప్ అందిస్తున్న హెచ్ఎం

మండల కేంద్రంలోని రామగిరి ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న జాహ్నవి నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం మహాలక్ష్మి తెలిపారు. పోటీ పరీక్షలలో ఈమె పాల్గొని ఉత్తీర్ణత సాధించి ఈ స్కాలర్ షిప్‌ను సాధించినట్టు హెచ్ఎం తెలిపారు. ఏడాదికి రూ.12వేలు చొప్పున నాలుగేళ్లపాటు ఈ స్కాలర్‌షిప్ అందించడం జరుగుతుందన్నారు. ఎంపికైన విద్యార్థిని హెచ్ఎం, ఉపాధ్యాయులు అభినందించారు.

# విద్యుత్‌శాఖ ఆపరేటర్ మృతి

- రూ.40వేలు ఆర్థిక సాయం అందించిన సిబ్బంది


మృతుని తల్లికి ఆర్థిక సాయం అందిస్తున్న విద్యుత్ సిబ్బంది

రామగిరి, మార్చి 11 ప్రభాతవార్త

మండలంలోని పేరూరు సబ్‌స్టేషన్‌లో పనిచేస్తున్న ఆపరేటర్ కురుబ శివయ్య(48) బుధవారం మృతి చెందాడు. కురుబ శివయ్య స్వగ్రామం పేరూరు. మృతునికి భార్య, కుమారుడు ఉన్నారు. గత కొన్ని రోజులుగా మృతుడు అనారోగ్యంతో బాధపడుతుండగా రెండు రోజుల నుంచి తీవ్ర అనారోగ్యంతో బెంగళూరులో చికిత్సలు పొందుతూ మృతి చెందాడు. ఈ షయం తెలుసుకున్న రిటైర్డ్ లైన్ మెన్ గోపాల కృష్ణ, లైన్ మెన్ పరమేశ్వర, సిబ్బంది కలిసి రూ.40వేలు విరాళాలు సేకరించి మృతుని తల్లికి అందజేశారు. మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

# బాల్య గర్భం భవిష్యత్తుకు శాపం


అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న దృశ్య

గోరంట్ల మార్చి 11 ప్రభాత వార్త

సోమందేపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ శాంతలక్ష్మి ఆదేశాల మేరకు టీనేజి ప్రెగ్నెన్సీపై అవగాహన కార్యక్రమం మరియు మహిళాదినోత్సవం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బుధవారం గోరంట్ల మండలంలోని మందలపల్లి ,పుట్టు గుండ్లపల్లి తండా అంగన్వాడీ కేంద్రంలో సూపర్ వైజర్ మంజుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం లో గర్భవతులు, తల్లులు, భర్తలు, ఇతరులు, మరియు అంగన్వాడి కార్యకర్తలు అరుణ. లక్షిట పాలమ్మీ మహిళా పోలీస్ మానస తదితరులు పాల్గొన్నారు.

# సమావేశంలో పాల్గొన్న వైకాపా నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు

అమరాపురం మార్చి 11 ప్రభాతవార్త


వైకాపా సమావేశంలో పాల్గొన్న దృశ్యం

ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలతో మాజీ శాసనసభ్యులు పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు టీజేఆర్ సుధాకర్ బాబు నాయకత్వంలో బుధ వారం కాకినాడలో జరిగిన రాష్ట్రస్థాయి వైకాపా పార్టీ ఎస్సి సెల్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో అమరాపురం మండలానికి చెందిన మడకశిర నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఉప్పార్లపల్లి శివన్న పాల్గొన్నారు. ముఖ్యంగా రాష్ట్రస్థాయిలో ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన ప్రముఖులు హాజరై రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంతో పాటు పార్టీ విజయం కోసం ఏ విధంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి అనేదానిపై ఎస్సీ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో వివరించడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన దళిత వ్యతిరేక విధానాలతో పాటు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించిన ప్రభుత్వం యొక్క విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వైకాపా బలోపేతానికి కృషి చేద్దామని తెలియజేసినట్లు ఆయన తెలిపారు. ప్రతి ఎస్సీ కాలోనిలో ఉన్న సమస్యలపై వైకాపా తరఫున పోరాటం చేయడానికి సమాయత్తం కావాలని రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు సుధాకర్ బాబు తెలియజేసినట్లు నియోజకవర్గ వైకాపా ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఉప్పార్లపల్లి శివన్న తెలిపారు.

# ప్రశాంతంగా జరిగిన ఇంటర్ పరీక్షలు

## 260 మంది విద్యార్థులు గైర్హాజరు

కొత్తచెరువు మార్చి 11 ప్రభాతవార్త

ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు బుధవారం ప్రశాంతంగా జరిగాయని డి ఐ ఈ ఓ చెన్నకేశవ ప్రసాద్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 42 పరీక్ష కేంద్రాల యందు పరీక్షలు లో ద్వితీయ సంవత్సర జనరల్ విద్యార్థులకు కామర్స్ మరియు ఒకేషనల్ విద్యార్థులకు బ్రిడ్జి కోర్సు ఫిజికల్ సైన్స్ పరీక్ష జరిగింది. జనరల్ విద్యార్థులలో 3550 మందికి గాను 3378 మంది విద్యార్థులు హాజరు అయ్యారు. 172 మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరు అయ్యారు. ఒకేషనల్ విద్యార్థులలో 820 మందికి గాను 732 మంది విద్యార్థులు హాజరు అయ్యారు. 88 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారు. జిల్లా మొత్తం మీద 4370 మంది విద్యార్థులకు గాను 4110 మంది విద్యార్థులు హాజరు అయ్యారు.260 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారు.నేటితో వొకేషనల్ విద్యార్థులకు పరీక్షలు పూర్తి అయ్యాయని డిఐఈ ఓ తెలిపారు.

# సీఎం సహాయనిధి పేదలకు పెన్నిధి


లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన టిడిపి జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే ఎంఎస్ రాజు

మడకశిర టౌన్ మార్చి 11 ప్రభాతవార్త

సీఎం సహాయనిధి పేదలకు పెన్నిధని జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్యే రాజు తెలిపారు.మడకశిర పట్టణం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు టిడిపి జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే ఎంఎస్ రాజు ముఖ్యమంత్రి సహాయ నిధి కి అర్జీలు పెట్టుకున్న లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఆరోగ్య సమస్య పట్ల ఆసుపత్రి లో చికిత్స తీసుకున్న ఆసుపత్రి బిల్లులను సీఎంఆర్ఎఫ్ ముఖ్యమంత్రి సహాయ నిధికి అర్జీలు పెట్టుకున్న 38 మందికి 17 లక్షల 35 వేల రూపాయల చెక్కులను పంపిణీ చేయడం జరిగింది, చెక్కులు తీసుకున్న లబ్ధిదారులు మాట్లాడుతూ సకాలంలో ఆసుపత్రి బిల్లులను ముఖ్యమంత్రి సహాయ నిధికి అర్జీలు పెట్టుకున్న మాకు చెక్కులు వచ్చేటట్లు చేసినటువంటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. యువ నాయకులు నారా లోకేష్ బాబు , ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ధన్యవాదాలు తెలియజేశారు. ఆసుపత్రి కి డబ్బులు పెట్టుకొని చితికిపోయిన ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న మా కుటుంబాలకు చెక్కులు రావడం వల్ల మా కుటుంబాలు ఆర్థిక సమస్యల నుండి ఉపశమనం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి రాష్ట్ర కుంచిటిగా ఒకలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ అన్ని మండల కన్వీనర్లు సింగల్ విండో అధ్యక్షులు అన్ని అనుబంధ కమిటీ నాయకులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# కోమాలో ఉన్న పేషెంట్ ను పరిశీలించిన జిల్లా వైద్యాధికారి

డాక్టర్ల నిర్లక్ష్యమే కారణం అంటున్న కుటుంబ సభ్యులు

కొత్తచెరువు మార్చి 11 ప్రభాతవార్త


కోమాలోకి వెళ్లిన బాధితురాలు యొక్క కుటుంబ సభ్యులతో విచారణ చేపట్టిన జిల్లా వైద్యాధికారి

పుట్టపర్తి మండలం వెంకట గారి పల్లి గ్రామానికి చెందిన హరిప్రసాద్ భార్య జ్యోతి, గర్భసంచి ఆపరేషన్ కి దేవి నర్సింగ్ హోమ్ కి వెళ్ళగా. అక్కడ హాస్పిటల్ వారు మత్తు ఇంజక్షన్ ఇచ్చి నిర్లక్ష్యం వహించడం తో ఆమె కోమాలేకి వెళ్ళారని కుటుంబ సభ్యులు తెలిపారు. దాదాపు 14 నెలలు గడిచిన కోమా నుంచి బయటికి రాకపోవడంతో బెంగళూరు లో ఒక ప్రైవేటు ఆసుపత్రిలో ఆరు నెలలు ఉండి దాదాపు కోటి రూపాయల వరకు వైద్య చికిత్సలకు ఖర్చు అయిందన్నారు. ఇందుకు కారణమైన ఆస్పత్రి యాజమాన్యం పేషెంట్‌ని ఇప్పటికీ ఏమాత్రం పట్టించుకోలేదన్నారు దీనితో జిల్లాకలెక్టర్, జిల్లా వైద్యాధికారికి. ఫిర్యాదు చేయడంతో. బుధవారం జిల్లా వైద్యాధికారి ఫిరోజ్ బేగం, కొత్త చెరువులో కమ్మ పాలెంలో వారి ఇంటిలో చికిత్సలు పొందుతుండగా ఈమెని పరిశీలించి కుటుంబ సభ్యులతో వివరాల అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రి యాజమాన్యం పూర్తి నిర్లక్ష్యంతోనే ఇలా జరిగిందని వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు.

# ఉండబండ వీరభద్రస్వామి ఆలయ హుండీల ఆదాయం రూ.14.18 లక్షలు

-ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్


హుండీ లెక్కింపును పర్యవేక్షిస్తున్న ఆలయ ఈవో కె.విజయ్‌కుమార్, ఇన్‌స్పెక్టర్ జి.రంగస్వామి నాయుడు తదితరులు

ఉరవకొండ, మార్చి 11 ప్రభాతవార్త

ఉరవకొండ నియోజక వర్గంలోని విడపనకల్లు మండలం పాల్తూరు గ్రామం లోగల ఉండబండ వీరభద్ర స్వామి ఆలయ హుండీల ద్వారా ఆలయానికి 14,18,454 రూపాయలు ఆదాయం సమకూరిందని ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్ తెలిపారు. వీరభద్రస్వామి వారికి భక్తులు 9 నెలల కాలంలో శాశ్విత హుండీల ద్వారా సమర్పించిన కానుక లను బుధవారం ఆలయ ఆవరణంలో దేవాదాయ ధర్మాదాయశాఖ పర్యవేక్ష ణ అధికారి జి.రంగస్వామినాయుడు సమక్షంలో హుండీలను తెరిచి లెక్కించగా నగదుతోపాటు 150గ్రాములవెండి హుండీలద్వారా సమకూరింద న్నారు. గత ఏడాదితో పోల్చితే ఆలయానికి హుండీల ద్వారా 1,55,426 రూపాయలు ఆదాయం పెరిగిందన్నారు. హుండీ లెక్కింపు కార్యక్రమంలో పాల్తూరు ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు సిబ్బందితోపాటు పాల్తూరు ఎస్ఐ పల్లా మురహరి, సిబ్బంది, ఆలయ అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

# మంటలు వ్యాపించి కాలిపోయిన కర్జూరపు మొక్కలు

కాలిపోయిన 300 మొక్కలు దాదాపు రూ.5లక్షలు వరకు నష్టం

బత్తలపల్లి, మార్చి 12 ప్రభాతవార్త


మంటలను ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

కర్జూరపు మొక్కలకు నిప్పు అంటుకొని దాదాపు 300 మొక్కలకుపైగా కాలిబూడిదయ్యాయి. దీంతో రూ. 5లక్షల వరకు నష్టం వాటిల్లినట్లు బాధిత రైతులు పేర్కొన్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. ధర్మవరం పట్టణంకు చెందిన దాశెట్టి నాగరాజు. సుబ్రమణ్యం, శ్రీనివాసులు అను రైతులు మండల కేంద్రమైన బత్తలపల్లిలోని బైపాస్ రోడ్డుకు ఆనుకొని పొలంలో నాటించారు. ఒక్కొమొక్కకు రూ. 4వేలు పెట్టి దుబాయి నుంచి బెర్రీ రకం కర్జూరపు మొక్కలను తెప్పించి నాటించి వాటిని సంరక్షించుకుంటున్నాడు. ఇవి వంద సంవత్సరాలు పంటను ఇస్తాయన్నారు. ఇప్పటికి పది సంవత్సరాలు అవుతోందన్నారు. అయితే బుధవారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు వేయడంతో పొలంలోని మొక్కలు అంటుకున్నాయి. దీంతో స్థానికులు సమాచారం ఇవ్వడంతో దర్మవరం నుంచి అగ్నిమాపక కేంద్ర వాహనం వచ్చి మంటలను అదుపు చేసినట్లు తెలిపారు. అప్పటికే దాదాపు 300కుపైగా మొక్కలు కాలిపోయినట్లు తెలిపారు. దీంతో దాదాపు రూ. 5లక్షల వరకు నష్టం వాటిల్లినట్లు తెలిపారు. ప్రస్తుతం పంట పూత దశలో ఉందన్నారు.

# అనారోగ్య సమస్యలతో వృద్ధుడి ఆత్మహత్య

-పట్టణ శివారు పెద్దవంకలో పురుగుల మందు తాగిన దైన్యం

ఉరవకొండ, మార్చి 11 ప్రభాతవార్త


పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకున్న వృద్ధుడు మేటి సిద్దప్ప


మేటి సిద్దప్ప (ఫైల్‌ఫోటో)

దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న మండల పరిధిలోని వెలిగొండ గ్రామానికి చెందిన మేటి సిద్దప్ప (72) అనే వృద్ధుడు పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకున్నాడు. పట్టణ శివారు చాబాల రోడ్డులోని వన్నూరుస్వామి పొలంపక్కనగల పెద్దవంకలో అతనిమృతదేహాన్ని బుధవారం స్థానికులు గుర్తించారు. పోలీసుల ద్వారా తెలిసిన మేరకు వివరాల్లోకి వెళితే...వెలిగొండ గ్రామానికి చెందిన మేటి సిద్దప్ప పట్టణంలోని స్థానిక పొట్టి శ్రీరాములు విగ్రహం వెనుకాలగల ఒక బంగారు, వెండి వస్తువుల విక్రయ దుకాణంలో అసిసెంట్‌గా పనిచేస్తున్నాడు. గత కొంత కాలంలో మధుమేహం, ఇతరత్రా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడు. ఈక్రమంలో మంగళవారం మధ్యాన్నం నుండి కనబడకుండా పోయిన అతని మృతదేహాన్ని పట్టణ శివారు చాబాల రోడ్డులోని వన్నూరుస్వామి పొలం పక్కనగల పెద్దవంకలోని ముళ్ల పొదల్లో స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించగా మృతుడు సిద్దప్ప పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకున్నట్లు నిర్ధారించారు. కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మృతుని కుడి కాలికి ఇదివరకే ఆపరేషన్ జరుగగా కాలివేళ్లను తొలగించారని ఇప్పుడు జబ్బు ముదరడంతో కాలు కూడా తీసివేయాలని డాక్టర్లు స్పష్టం చేశారని ఈక్రమంలో జీవితంపై విరక్తిచెంది ఆత్మహత్య చేసుకున్నట్లు స్పష్టమౌతోందన్నారు. మృతునికి భార్య అనసూయమ్మ, ముగ్గురు సంతానం మహేంద్ర, జ్ఞానేశ్వరి, బసవరాజు (అందరూ వివాహితులు) ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు.

# రైల్వే చందమామ పాఠశాల 63వ వార్షికోత్సవం..

విద్యలో ప్రతిభ కనబరిచిన విద్యార్థుకు సైకిళ్ళు పంపిణీ.. చంద్రశేఖర్ గుప్తా, సుధాకర్



చందమామ స్కూల్ 63 వ వార్షికోత్సవంలో పాల్గొన్న డిఆర్ఎం గుంతకల్ డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా. ఏ డి ఆర్ ఎం . సుధాకర్

గుంతకల్ రైల్వే మార్చి 10: ప్రభాత వార్త

గుంతకల్ రైల్వే డివిజన్‌లో సౌత్ సెంట్రల్ రైల్వే ఉమెన్స్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ (SCRWWO ) ఆధ్వర్యంలో చందమామ పాఠశాల 63వ వార్షికోత్సవం గుంతకల్ రైల్వే ఇన్స్టిట్యూట్‌లో అత్యంత ఉత్సాహంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుంతకల్ డివిజన్ రైల్వే మేనేజర్ చంద్రశేఖర్ గుప్తా, ఏ డి ఆర్ యం సుధాకర్ పాల్గొన్నారు. మరియు ఉమెన్స్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ అధ్యక్షురాలు మమతా గుప్తా మరియు. ఉపాధ్యక్షురాలు సునీత లు పాల్గొన్నారు. విద్యలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహిస్తూ, చందమామ పాఠశాల నుండి ఉత్తీర్ణులైన ఉత్తమ విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేసారు. అలాగే ప్రతి తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పతకాలు మరియు ప్రశంసా పత్రాలు అందజేశారు. పాఠశాల అభివృద్ధికి కృషి చేసిన వారిని సత్కరించారు. ప్రతి తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పతకాలు మరియు సర్టిఫికెట్లు ప్రదానం చేయడంతో పాటు, పాఠశాల నుండి వెళ్లే విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేశారు. అంకితభావంతో పనిచేసిన ఉపాధ్యాయులు మరియు సహాయక బృందాలకు ప్రత్యేకంగా గుర్తింపు ను ఇచ్చారు. ఉత్తమంగా సేవలందించిన బోధనా మరియు బోధనేతర సిబ్బంది, ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది సభ్యులు, అలాగే స్కౌట్స్ మరియు గైడ్స్ వారికి చేసిన విలువైన సేవలకు పురస్కారాలు అందజేశారు. పాఠశాల విద్యార్థులు నిర్వహించిన రంగులమయమైన సాంస్కృతిక కార్యక్రమాలు మరింత ఉత్సాహంగా మార్చారు. ఈ కార్యక్రమదలో రైల్వే సీనియర్ అధికారులు మరియు ఆర్గనైజషన్ సభ్యులు విద్యార్థులు,పిల్లల తల్లిదండ్రులు హాజరయ్యారు.

# రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యునిగా నియమించినందుకు హర్షం

అగళి, మార్చి 11 ప్రభాతవార్త


హర్షం వ్యక్తం చేస్తున్న టిడిపి నాయకులు

రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులుగా నియమితులైన డా.శ్రీనివాసమూర్తికి శుభాకాంక్షలు తెలియజేయడంతోపాటు ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి, తెలుగుదేశం పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారాలోకేష్, ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి ఆశీస్సులతో ఈ పదవి దక్కిందని ఈ పదవి దక్కడంపైన సంతోషం వ్యక్తం చేయడంతోపాటు ఇచ్చిన పదవికి న్యాయం చేస్తానని డాక్టర్ శ్రీనివాసమూర్తి ఈ సందర్భంగా అన్నారు. కమిషన్ బోర్డు సభ్యునిగా నియమితులైనందుకు జడ్పిటిసి ఉమేష్, మండల కన్వీనర్ తిప్పేస్వామి, సింగిల్ విండో అధ్యక్షులు కుమారస్వామి, జిల్లా తెలుగుదేశంపార్టీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ శ్రీనివాస్‌మూర్తి, మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్ యాదవ్, మార్కెట్‌యార్డు డైరెక్టర్ కెంచు యాదవ్, తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ ప్రధాన కార్యదర్శి రాజన్న, కరియన్న, వెంకటేష్, శిగనాగప్ప, రమేష్, శశి, సర్పంచు రంగన్న, సర్పంచు నరసింహమూర్తి, గోవిందరాజు, మాజీ ఎంపిపిలు బసవరాజు, నరసింహప్ప, శివలింగప్ప, షౌకతలి తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# విద్యార్థినులకు ఎగ్జామ్ కిట్స్ పంపిణీ

పుట్టపర్తి (కల్చరల్), మార్చి 11, ప్రభాతవార్త


విద్యార్థినులకు ఎగ్జామ్ కిట్ లను పంపిణీ చేస్తున్న దృశ్యం

పుట్టపర్తి లోని మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాలలో 10వ తరగతి విద్యార్థినులకు ఎగ్జామ్ కిడ్స్ పంపిణీ చేశారు. వివేకానంద ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధి ఆర్. ఆర్.రాజు ఎగ్జామ్ ప్యాడ్, రెండు పెన్నులు, ఒక పెన్సిల్, లాంగ్ స్కేల్, ఎరేజర్, షార్ప్నర్, ఒక పౌచ్, హాల్ టికెట్ ఫోల్డర్, ఒక కెరీర్ గైడెన్స్ పుస్తకం లను పంపిణీ చేశారు. ఒత్తిడిని అధిగమించి పరీక్ష ఎలా వ్రాయాలో కొన్ని మెళకువలను, చిట్కాలను విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రమాదేవి, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

# దిష్టి బొమ్మల్లా మినీ వాటర్ ట్యాంకులు

వినియోగానికి నోచుకోని వైనం ప్రజాధనం వృథా

పరిగి మార్చి 11(ప్రభాత వార్త):


శిథిలావస్థలో మినీ వాటర్ ట్యాంకులు

సత్యసాయి జిల్లా పరిగి మండల కేంద్రంలో పలు కాలనీలలో గత ప్రభుత్వం తాగునీటి సమస్యను తీర్చాలనే సదుద్దేశంతో మినీ వాటర్ ట్యాంకులను ఏర్పాటు చేసింది కానీ వాటికి పైప్ లైన్లతో నీళ్లను నింపి ప్రజల తాగు నీటి అవసరాలు తీర్చలేక దిష్టిబొమ్మల్ల దర్శనమిస్తు న్నాయి, వాటి ఏర్పాటుపై ప్రజాధనం వృథా చేసి గుత్తేదారులు జేబులు నింపుకున్నారే తప్ప వాటిని వినియోగంలోకి తీసుకురావడం మరిచారు నాయకులు అధికారులు, ఎవరో చేసిన శంకుస్థాపన మేము పూర్తి చేయడం ఏంటని వీటిని విస్మరించింది ప్రస్తుత ప్రభుత్వం . ఏది ఏమైనా నాయకులు అధికారులు మినీ వాటర్ ట్యాంకుల వినియోగంపై చొరవ చూపి అవి శిథిలం కాకుండా పైపులను ఏర్పాటు చేసి నీటితో నింపి ఈ వేసవిలో నీటి ఎద్దడి లేకుండా ప్రజల దాహార్తి తీర్చడానికి త్వరితగతిన చొరవ తీసుకుంటారని గ్రామ ప్రజానీకం కోరుకుంటున్నారు పరిగి గ్రామమే కాకుండా మండలంలోని ప్రతి పల్లెలో నీటి సమస్య తీవ్ర రూపం దాల్చుతోంది, ప్రజలు వ్యవసాయ బోర్ల వద్ద నీటిని తెచ్చు కుంటున్నారు, నీటి సమస్యకు కారణం ఏంటని,నాయకులను, అధికారులను ప్రశ్నించిగా బోర్లలో నీరు తగినంత రావడం లేదని, మరియు దానికి తోడు ఫీజులు వైర్లు దొంగతనానికి గురికావడం జరుగుతూ ఉందని వాపోయారు,చెరువుల్లో సంవృద్ధిగా నీరు ఉన్న బోర్లల్లో నీరు రాక పోవడం ఏంటని గ్రామ ప్రజలు ఆశ్చర్యానికి గురవుతున్నారు.

# కాఫీ విత్ క్యాడర్‌లో టిడిపి క్యాడర్ ఔట్

ఎర్రబల్లిలో వైసీపీలో చేరిన టిడిపి శ్రేణులు

మాజీ మంత్రి ఉష శ్రీ చరణ్ సమక్షంలో పార్టీలో చేరిక, స్వాగతిస్తూ కండువాలు వేసిన వైనం.

గోరంట్ల మార్చి 11 ప్రభాతవార్త.


వైసీపీలో చేరిన టిడిపి శ్రేణులు.

మండలంలోని నార్సింపల్లి పంచాయతీ పరి ధిలోని ఎర్రబల్లి గ్రామానికి చెందిన టిడిపి శ్రేణులు బుధ వారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, మాజీమంత్రి ఉషశ్రీ శ్రీ చరణ్ సమక్షంలో వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం గ్రామంలో నిర్వహించిన కాఫీ విత్ కేడర్ కార్యక్రమాల సందర్భంగా గ్రామానికి చెందిన 8 కుటుంబాలు వైసీపీ తీర్థం పుచ్చుకున్న నేపథ్యంలో ఆ కుటుంబాలకు స్వాగతిస్తూ పార్టీ కండువాలు వేసి జిల్లా అధ్యక్షురాలు స్వాగతించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు వెంకటేష్, పట్టణ అధ్యక్షులు మేదర శంకర, జిల్లా ఉపాధ్యక్షులు రఘురామిరెడ్డి, పోతుల రామకృష్ణారెడ్డి, పట్టణ ఉపసర్పంచ్ రాజారెడ్డి, బూదిలి శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీపీ ఫక్రుద్దీన్ పాల్గొన్నారు.

# రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ బోర్డు సభ్యులుగా డాక్టర్ శ్రీనివాసమూర్తి

గుడిబండ మార్చి 11 ప్రభాతవార్త


డాక్టర్ శ్రీనివాసమూర్తి

రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ బోర్డు సభ్యులుగా డాక్టర్ శ్రీనివాసమూర్తి నియమితులయ్యారు.ఈ సందర్భంగా ఆయన ఎంతో కాలంగా తెలుగుదేశం పార్టీ అభివృద్ధి, అభ్యున్నతికి చేసిన కృషికి గుర్తింపు దక్కిందని ఆయన అభిమానులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేస్తూ డాక్టర్ శ్రీనివాసమూర్తి కు శుభాకాంక్షలు తెలిపారు.ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకంతో రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ బోర్డు సభ్యులుగా అవకాశం కల్పించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు,నారా లోకేష్, ఎంఎల్ఏ ఎంఎస్ రాజు, మాజీ ఎంఎల్సీ గుండుమల తిప్పేస్వామికు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు.

# రైతు ఫార్మర్ ఐడి ఇక తప్పనిసరి


రైతులతో మాట్లాడుతున్న ఏవో

రొళ్ల మార్చి 11 (ప్రభాతవార్త):

మండలంలోని వ్యవసాయ రైతులు,రైతు ఫార్మర్ ఐడి ఇక కచ్చితంగా చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి వెంకట బ్రహ్మం సూచించారు. ఈ మేరకు బుధవారం మండలం లోని గుడ్డ గురికి పంచాయతీలో రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ.. ప్రభుత్వం నుంచి వ్యవసాయ శాఖ ద్వారా లబ్ధి పొందే పిఎం కిసాన్,అన్నదాత సుఖీభవ తదితర ప్రభుత్వ పథకాలు అందాలంటే ఫార్మర్ఐడి తప్పనిసరి చేయించుకోవాలన్నారు. పెండింగ్లో ఉన్న రైతులు కచ్చితంగా ఈనెల12 వతేదీలో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని కోరారు.పెండింగ్ లిస్టును సంబంధిత రైతు సేవా కేంద్రంలో లిస్టు సరిచు సుకోవాలన్నారు.ఈ ఐడిని ఓటీపీ నుంచి గాని లేదా రైతు వస్తే రైతు పేస్ ఐడి తో గాని చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో గ్రామ రైతులు , హార్టికల్చర్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

# కేజీబీవీలో దరఖాస్తు చేసుకోండి

రొళ్ల మార్చి 11 (ప్రభాతవార్త):

మండల పరిధిలోని ఆవినకుంటలో గల కస్తూర్బా గాంధీ కళాశాలలో 2026 27 విద్యాసంవత్సరానికి 6వ తరగతి, ఇంటర్ ప్రథమ సంవత్సరంలో అడ్మిషన్ పొందుట కొరకు ఆన్లైన్లో ద్వారా దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల కళాశాల ఎస్ ఓ మున్వర్ జాన్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు. పాఠశాల విద్యాశాఖ, సర్వ శిక్ష అభియాన్ ప్రాజెక్ట్ వారినియమ,నిబంధనలో పారదర్శకంగా సీట్లు భర్తీ ప్రక్రియ జరుగును తెలిపారు. ఆరో తరగతిలో 40 సీట్లు, ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 40 సీట్లు భర్తీ చేయనున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతంలో వార్షిక ఆదాయం 1,20,000 లోపల ఉండాలన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## 14న లక్ష్మివెంకటేశ్వరస్వామి ఆలయంలో గీతాపారాయణం, ప్రవచన కార్యక్రమాలు

**-భక్తులు, సాధకులు తరలిరావాలని ఆలయ కమిటీ పిలుపు**



ఉరవకొండ, మార్చి 11 ప్రభాతవార్త

పట్టణంలోని అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారికి పక్కనగల డ్రైవర్స్ కాలనీలోని లక్ష్మివెంకటేశ్వరస్వామి సహిత పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయంలో ఈనెల 14వ తేదీ స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం పాల్గుణ శుద్ధ ఏకాదశి శనివారం సాయంత్రం 4 గంటల నుండి గీతాపారాయణం, ప్రవచన కార్యక్రమాలు జరుగుతాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమాలకు గీతా సమితి సభ్యులు, నిత్య యోగా సాధకులు, సత్సంగ సభ్యులు తప్పక హాజరు కావాలని కోరారు.

## 10వేల సభ్యత్వాలు చేయడం లక్ష్యం

ధర్మవరంటౌన్ , మార్చి 11 ప్రభాతవార్త



విలేఖరులసమావేశంలో మాట్లాడుతున్న చిలకం మధుసూదన్రెడ్డి

రాయలసీమలోని ప్రతినియోజకవర్గంలో 10వేల సభ్యత్వాలు నమోదు చేయడమే లక్ష్యమని జనసేన పార్టీ రాష్ట్ర ప్రదానకార్యదర్శి చిలకం మధుసూదన్రెడ్డి పేర్కొన్నారు. స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయప మాట్లాడారు.. జనసేన పార్టీ ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఈనెల 17వ తేదీ వరకు పొడిగించడం జరిగిందని ఆయన తెలిపారు. ఉమ్మడి అనంతపురం జిల్లాతోసహా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అబిమానులు తప్పని సరిగా సభ్యత్వం నమోదు చేసుకోవాలని పిలుపు నిచ్చారు. సభ్యత్వనమోదు కార్యక్రమాన్ని ప్రతినియోజకవర్గంలో పండుగ వాతావరణంలో నిర్వహించి ఒక వేడుకలా ముందుకు తీసుకెళ్లాలన్నారు. మొత్తం రాష్ట్రవ్యాప్తంగా 50లక్షల వరకు సభ్యత్వాలు నమోదు అయ్యే దిశగా కృషిచేస్తున్నామన్నారు పార్టీని గ్రామస్థాయి నుంచి రాష స్థాయి వరకు బలోపేతం చేసేలా అందరం కలిసికట్టుగా కృషిచేయాలని ఆయన పిలుపు నిచ్చారు.

## మండల కేంద్రంలో స్వచ్ఛరథం ప్రారంభం

బ్రహ్మసముద్ర మార్చి 11 ప్రభాతవార్త



స్వచ్ఛరథం ప్రారంభిస్తున్న దృశ్యం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలమే రకు పంచాయతీరాజ్ శాఖ ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన "స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర" కార్యక్రమంలో భాగంగా బ్రహ్మసముద్రం మండల కేంద్రంలో ఎంపీడీవో ఆదేశాల మేరకు డిప్యూటీ ఎంపీడీవో యోగేష్ ఆధ్వర్యంలో "స్వచ్ఛ రథం" ప్రారంభించడం జరిగింది. ఈ స్వచ్ఛరథం ఇందులో భాగంగా పొడి చెత్త అనగా ప్లాస్టిక్ బాటిల్స్, ప్లాస్టిక్ సీసాలు, అట్ట ముక్కలు, పేపర్లు, పాత ఇనుము వంటి పొడి చెత్తను(గుజరి సామాన్లు) తీసుకుని అందుకు బదులుగా ఇంటికి ఉపయోగపడే కిరాణా ఇతర వస్తువులు ఇవ్వబడతాయి. అందువల్ల ప్రతి గ్రామంలో పొడి చెత్త పూర్తిగా తొలగించే అవకాశం ఉంటుంది గనుక ఈ స్వచ్ఛ రథం ను ప్రారంభించడం జరిగింది. ఈ స్వచ్ఛ రథం ప్రతి నెల మండలంలో గల అన్ని గ్రామపంచాయతీలలో గల అన్ని గ్రామాలలో తిరుగుతుంది. కావున ప్రజలందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాల్సిందిగా తెలియజేస్తున్నాము. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో యోగేష్, మండల స్వర్ణ గ్రామ సచివాలయ అధికారి సమీర్ ఖాన్, మండలంలోని అందరూ పంచాయతీ అభివృద్ధి అధికారులు, హరిత రాయబారులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు మొదలైన హెచ్పీవీ వ్యాక్సినేషన్

**-సద్వినియోగం చేసుకోవాలన్న వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్నాయక్**

ఉరవకొండ, మార్చి 11 ప్రభాతవార్త



వ్యాక్సినేషన్ ప్రారంభించి మహిళలతో మాట్లాడుతున్న వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్నాయక్

మహిళల్లో గర్భాశయ క్యాన్సర్ను నివారించడానికి ప్రభుత్వం చేపట్టిన హెచ్పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమం బుధవారం మండల పరిధిలోని రాకెట్ల పీహెచ్సీలో ప్రారంభమైంది. పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్నాయక్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి వెంకటేష్ నాయక్ మాట్లాడుతూ 14 సంవత్సరాల వయసు దాటిన అమ్మాయిలకు వ్యాక్సిన్ వేయడం జరుగుతుందన్నారు. పీహెచ్సీలో మాత్రమే వ్యాక్సిన్ వేస్తారని బాలికల తల్లిదండ్రులు తమ పిల్లలకు వ్యాక్సిన్ తప్పక వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్వో నాగరంగయ్య, హెల్త్ సూపర్వైజర్ శేఖర్, స్టాఫ్ నర్సు సునీత తదితరులు పాల్గొన్నారు.

## నైపుణ్యాభివృద్ధి, పీజీసెట్ పై అవగాహన

ధర్మవరంటౌన్ , మార్చి 11 ప్రభాతవార్త



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్కేయూ ప్రొఫెసర్లు

పట్టణంలోని శ్రీనివాస డిగ్రీ, పీజీ కళాశాలలో విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి, పీజీసెట్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్టు కళాశాల ప్రిన్సిపల్ మునల్ రెడ్డి తెలిపారు. బుధవారం కళాశాలలో తృతీయ సంవత్సరం విద్యార్థులకు ఎస్కేయూ నుండి డైరెక్టర్ ఆఫ్ ఎవాల్యూషన్ ప్రొఫెసర్ జీవీరమణ, ప్రొఫెసర్ మునినారాయణప్పలు ముఖ్యఅతిదులుగా విచ్చేసి ఉన్నత విద్య..భవిష్యత్ అవకాశాలు అనే అంశంపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. డిగ్రీ పూర్తికాగానే పీజీసెట్ ఎంట్రెన్స్ పరీక్షలకు ఏ విధంగా దరఖాస్తులు చేసుకోవాలి, ఆన్లైన్ ప్రక్రియలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు క్షున్నంగా వివరించారు. అదేవిధంగా మారుతున్న కాలానికి అనుగుణంగా ఏయే పీజీకోర్సులు చేస్తే త్వరగా ఉపాది లబిస్తుంది. ఏ విభాగాల్లో ఖిఉన్నత అవకాశాలు ఉన్నాయో వారు దిశానిర్దేశం చేశారు. ఉన్నతవిద్యలో రాణించాలంటే కేవలం సబ్జెక్టు జ్ఞానమే కాకుండా విశ్లేషణాత్మక నైపుణ్యాలు కూడా అవసరమని వారు సూచించారు. అనంతరం విద్యార్థులకు ప్రిన్సిపల్ మునల్ రెడ్డి మాట్లాడుతూ... విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని యూనివర్సిటీ స్థాయిప్రొఫెసర్లతో ఇలాంటి అవగాహన సదస్సులు నిర్వహించామన్నారు.

## మార్చి 2027 నాటికి మడకశిరలో రైలు కూత పెట్టాలి

**రైల్వే కాంట్రాక్టర్లకు మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు ఆదేశం...**

**మడకశిరలో రైల్వే లైన్ల నిర్మాణ పనుల పరిశీలన**

మడకశిర టౌన్ మార్చి 11 ప్రభాతవార్త

మడకశిరలో 2027 మార్చి నాటికి రైలు కూత వినిపించాలని, దీనికి అనుగుణంగా మడకశిర రైల్వే లైను పనులను శరవేగంగా పూర్తిచేయాలని రైల్వే కాంట్రాక్టర్లను మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు మరియు శ్రీసత్యసాయిజిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు ఎం.ఎస్.రాజు ఆదేశించారు. బుధవారం రాయదుర్గం తుముకూరు రైల్వే లైనును మడకశిరకు అనుసంధానించే ప్రక్రియ, దాని పనుల పురోగతిని మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు మంగళవారం ఉదయం పర్యవేక్షించారు. పనులు జరుగుతున్న తీరుపై కాంట్రాక్టర్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. మడకశిర నియోజకవర్గానికి రైల్వే లైను కల అని వివరించారు. మడకశిర నియోజకవర్గ ప్రజలకు రైలును 2027 మార్చి నాటికి అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. పనుల్లో నాణ్యతా లోపాలు లేకుండా చూడాలని ఆదేశించారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్రకార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి, వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మడకశిర రూరల్ కన్వీనర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వంట గ్యాస్ల కొరత రాకుండా చూసుకోండి-తహసిల్దార్ లక్ష్మీనరసింహం

అమరాపురం మార్చి 11 ప్రభాతవార్త

మండలంలో గ్యాస్ వినియోగదారులకు కుటుంబ అవసరాలకు వంట గ్యాస్ కొరత లేకుండా చూసుకోవాలని అమరాపురం మండల తహసిల్దార్ లక్ష్మీనరసింహం సంబంధిత ఏజెన్సీలకు జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలను వివరించారు. వంట గ్యాస్ సరఫరాలో భాగంగా బ్లాక్ లో గ్యాస్ అమ్మకూడదని ఆయన పేర్కొన్నారు. జిల్లాలోని గ్యాస్ డీలర్స్ అందరికీ గృహ వినియోగ సిలిండర్లను కొరత రాకుండా నిలువలు తగినంతగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత గ్యాస్ ఏజెన్సీ వారికి ఆయన తెలియజేశారు. గ్యాస్ వినియోగదారులకు ఎప్పటికప్పుడు అవసరమైన సందర్భాలలో గ్యాస్ లను సరఫరా చేయాలని ఆయన సూచించారు.

## పాఠశాల స్థలదాత బావాజీ లక్ష్మణ్ దాస్ పేరు పెట్టండి

అమరాపురం మార్చి 11 ప్రభాతవార్త



వినతి అందిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు దాదాపు పది ఎకరాల స్థలాన్ని దానంగా అందించిన విద్యకు భూదాన దాత దివంగత బావాజీ లక్ష్మణ దాస్ పేరును జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు బావాజీ లక్ష్మన్నదాస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అని అధికారికంగా ప్రభుత్వం ప్రకటించే విధంగా కృషి చేయాలని కడప జిల్లా విద్యాశాఖ ఆర్జిడి కె శామ్యూల్కు స్థలదాత కొనసాగించాలని విద్యాశాఖ కడప డివిజనల్ ఆర్జెడి శ్యాముల్ కు స్థలదాత వారసుడు డాన్స్ మాస్టర్ రవిచంద్ర వినతిఅందజేశారు. అమరాపురం మండలంలో పర్యటించిన ఆర్జేడికి రవిచంద్ర వినతి అందిస్తూ మండల కేంద్రంలో దివంగత బాబాజీ లక్ష్మణ్ దాస్ ఎంతోమంది నిరుపేద విద్యార్థులకు విద్య కోసం కోట్లాది రూపాయల విలువగల అమరాపురం నడిబొడ్డున ఉన్న స్థలాన్ని పాఠశాల భవనాల నిర్మాణంకోసం స్థలాన్ని దానంగాఅందించారని అందుకు ప్రభుత్వం పాఠశాలకు బావాజీ లక్ష్మణ దాస్ పేరును ప్రకటించి తగిన గుర్తింపు ఇవ్వాలని వారసుడు రవిచంద్ర వినతి పత్రాన్ని అందజేశారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి స్థలాన్ని పాఠశాలకు కేటాయించిన దాత కుటుంబానికి న్యాయం చేసే విషయంపై పరిశీలించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

## ఎన్ఎంఎంఎస్ కు 14 మంది విద్యార్థినిల ఎంపిక

ధర్మవరంటౌన్ , మార్చి 11 ప్రభాతవార్త



ఎన్ఎంఎంఎస్ కు ఎంపికైన బీఎస్ఆర్ మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినిలు

నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్(ఎన్ఎం ఎంఎస్) కు తమ పాఠశాల విద్యార్థినిలు 14 మంది ఎంపికైనట్టు పాఠశాల హెచ్ఎం జ్యోతిలక్ష్మి తెలిపారు. గత ఏడాది డిసెంబరు 3న జరిగిన ఎన్ఎంఎంఎస్ పరీక్షలలో తమ పాఠశాల విద్యార్థినిలు ప్రతిభ కనబరచి ఎన్ఎంఎంఎస్ కు ఎంపికైనట్టు ఆమె తెలిపారు. దీంతో పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు విద్యార్థినిలను బుధవారం అభినందించారు.

## క్రీడల్లో ప్రతిభ చాటిన శ్రీ గణేష్ మున్సిపల్ ఉన్నత పాఠశాల, శాంతినగర్ మున్సిపల్ హై స్కూల్ విద్యార్థులు

ధర్మవరంటౌన్ మార్చి 11 ప్రభాతవార్త

ఇటీవల కొత్త చెరువులోని జడ్పీ గర్ల్స్ హైస్కూల్లో నేషనల్ సైన్స్ డే విజ్ఞాన వారోత్సవాల్లో పట్టణంలోని సుందరయ్య నగర్ లోని శ్రీ గణేష్ మున్సిపల్ ఉన్నత పాఠశాల, శాంతినగర్ లోని మున్సిపల్ హై స్కూల్ విద్యార్థులు అన్ని కేటగిరీలలో మంచి ప్రతిభతో పాటు బహుమతులను కూడా పొందడం జరిగిందని హెడ్మాస్టర్ లు బిల్లే భాస్కరయ్య, ఉమాపతి లు తెలిపారు..... అనంతరం వారు మాట్లాడుతూ జిల్లా స్థాయిలో నిర్వహించిన పోటీలలో శ్రీ గణేష్ మున్సిపల్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 8వ తరగతికి సంబంధించి డ్రాయింగ్ పోటీలలో ప్రథమ బహుమతిని కె తేజేశ్వర్, క్విజ్ పోటీలలో ప్రథమ బహుమతిని ఎస్ కార్తికేయ, వ్యాసరచన పోటీల్లో మూడవ బహుమతి పి నవ్జియా, ఎలోకేషియన్ పోటీల్లో రెండవ బహుమతి సి లాస్య, ఆరవ తరగతి కి సంబంధించి ఎలోకిషన్ ఫస్ట్ ప్రైజ్ లో, ఏడవ క్లాసుకు సంబంధించి ఎ లోకేషన్ రెండవ ప్రైజ్ బి హేమంత్ బహుమతులు గెలుచుకున్నారు . ఈ సందర్భంగా బహుమతులు పొందిన విద్యార్థిని విద్యార్థులను పాఠశాల హెడ్మాస్టర్ భాస్కరయ్యతో పాటు సైన్స్ ఉపాధ్యాయులు రామకృష్ణ, హనుమంతులు ,హరికృష్ణ ,రామ్మోహన్, రాము, నాగమణి తదితరులు అభినందించారు. శాంతినగర్ లోని మున్సిపల్ హై స్కూల్ ఎస్.బి. రేఖ, అప్పిరెడ్డి శ్రీలత, కె. పార్వతమ్మ గైడ్ టీచర్స్ ఆధ్వర్యంలో విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజేత విద్యార్థులను మరియు గైడ్ టీచర్లను పాఠశాల తరపున అభినందనలు తెలియజేశారు.

## కంబదూరు కేజీబీవీలో ప్రవేశాలకు దరఖాస్తు ఆహ్వానం

కంబదూరు, మార్చి 11 ప్రభాతవార్త



కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపల్ రూప

కంబదూరు కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం కేజీబీవీలో 202627 విద్యా సంవత్సరానికి ప్రవేశాలకోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్రూప బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 6 తరగతికి 40 సీట్లు, ఇంటర్ మొదటి సంవత్సరం 40, ఇంటర్ ద్వితీయ సంవత్సరం 2 సీట్లు అందుబాటులో ఉన్నాయని ఆమె వెల్లడించారు. అర్హత కలిగిన బాలికలు ఈనెల 12 తేదీలోపు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఏప్రిల్ 13 నుంచి 17 వరకు ధ్రువీకరణ పత్రాలను పరిశీలిస్తామని తెలిపారు.

## టైరు పంక్చర్ కావడంతో గాయత్రి పాల వ్యాన్ బోల్తా

**-జాతీయ రహదారిలో జరిగిన ప్రమాదంలో డ్రైవర్కు స్వల్ప గాయాలు**

**-వందలాది లీటర్ల పాలు, పెరుగు ప్యాకెట్లు ఎత్తుకెళ్లిన ప్రయాణీకులు**

ఉరవకొండ, మార్చి 11 ప్రభాతవార్త



జాతీయ రహదారిలో పంక్చర్ కావడంతో బోల్తాపడిన గాయత్రి పాల వ్యాన్, క్యాన్లు



క్యాన్లలోని పాలు, పెరుగు ప్యాకెట్లను తీసుకెళ్లడానికి ఎగబడుతున్న జనం దృశ్యాలు

టైరు పంక్చర్ కావడంతో గాయత్రి పాల వ్యాన్ బోల్తా పడిన ఘటన బుధవారం సాయంత్రం మండల పరిధిలోని పెన్నహోబిళం గ్రామ సమీపంలోని అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారిలో చోటు చేసుకుంది. స్థానికుల ద్వారా తెలిసిన మేరకు వివరాల్లోకి వెళితే...జిల్లా కేంద్రం అనంతపురం నుంచి ఉరవకొండకు పాలు, పెరుగును డెలివరీ చేయడానికిగాను వస్తున్న వ్యాన్కు జాతీయ రహదారిలో మూలగిరిపల్లి క్రాస్ రోడ్డు వద్దకు రావడంతో వ్యాన్ వెనుక టైరు పంక్చర్ కావడంతో కంట్రోల్కాక వాహనం మూడు పల్టీలు కొట్టినట్లు సమాచారం. దీంతో వాహనం డ్రైవర్కు స్వల్ప గాయాలుకాగా వాహనంలోని పాలు, పెరుగు ప్యాకెట్ల క్యాన్లు మొత్తం వాహనం నుండి చెల్లాచెదురుగా బయటపడి కొన్ని పాలు, పెరుగు ప్యాకెట్లు పగలిపోయాయి. అయితే విషయం తెలియగానే భారీగా అక్కడికి చేరుకున్న వందలాది మంది జనం పాలు, పెరుగు ప్యాకెట్లను వెతికి తీసుకెళ్లడం కనిపించింది.

## విద్యార్థులకు మట్టి నమునా సేకరణ, మట్టి ఆరోగ్య పత్రంపై అవగాహన

అగళి, మార్చి 11 ప్రభాతవార్త



విద్యార్థులకు మట్టి నమూనా గురించి వివరిస్తున్న ఏఓ నాగరాజు

అగళి మండలం లోని పియం శ్రీఆదర్శ పాఠశాల, జూనియర్ కాలేజ్ విద్యార్థులకు మట్టి నమూనా సేకరణ, మట్టి ఆరోగ్య పత్రంపై మండల వ్యవసాయ అధికారి నాగరాజు ఉపాధ్యాయులతో కలిసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా మట్టినమూనాలు ఏవిధంగాతీయాలి, మట్టిపరీక్ష, మట్టిఆరోగ్యపత్రం ఉపయోగాలు కూడా విద్యార్థులకు చాలా వివరంగా తెలియజేయడం జరిగింది. అలాగే విద్యార్థులు రైతుల నుంచి 50 మట్టి నమూనాలు సేకరణ చేసి మట్టి పరీక్ష కేంద్రానికి పంపించాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు రైతు సేవ కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి భాషా ఉత్సవాలకు ఎంపికైన విద్యార్థులు

బుక్కపట్నం, మార్చి 11, ప్రభాతవార్త



మండల స్థాయి భాషా ఉత్సవాల పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

మండల స్థాయిలో భాషోత్సవాలు నిర్వహణలో భాగంగా బుధవారం బుక్కపట్నం బాలికల ఉన్నత పాఠశాల నందు మూడు భాషల్లో పోటీలు నిర్వహించారు. ప్రతి అంశంలోనూ మండల స్థాయిలో మొదటి స్థానం పొందిన విద్యార్థులను ఎం ఈ ఓ లు గోపాల్ నాయక్, మోహన్ బాబు, ప్రధానోపాధ్యాయులు వెంకటేష్ లు అభినందించారు. ఎంపికైన వారు గురువారం ఉదయం 10 గంటలకు కొత్తచెరువు బాలికల ఉన్నత పాఠశాల నందు జరిగే జిల్లా స్థాయి భాషోత్సవాలకు హాజరుకావాలని కోరారు. మండల స్థాయిలో జరిగిన పోటీల్లో తెలుగు బాష నందు కథా రచనలో మధిర బైలు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఐదవ తరగతి విద్యార్థిని దివ్య,మహాత్మా జ్యోతిబా పాఠశాల, 8వతరగతి విద్యార్థి చైతన్య, పద్యాల పోటీలలో మధురై బైలు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నాలుగవ తరగతి విద్యార్థిని నందిని, బుక్కపట్నం బాలికల ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థిని లక్ష్మి ప్రణతి నిలిచారు. పాటల పోటీలో బుచ్చయ్య గారి పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని పద్మిని , బుక్కపట్నం బాలికల ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థిని లిఖిత ఎంపికయ్యారు. ఆంగ్లం నంనందు షార్ట్ స్టోరీ రైటింగ్ లో మాలతీ, నిహారిక, పోయెమ్స్ అండ్ ఒకేబులరీ టెస్ట్ నందు మదిరేబయలుకు చెందిన పవిత్ర, మహత్మ జ్యోతిబా పాఠశాల చెందిన హర్షిత ప్రియదర్శిని, రోల్ ప్లే స్టూడెంట్స్ స్టోరీ టెల్లింగ్ లో శ్రేయాన్ మోర్య, మైథిలి, డ్రామా నందు కేజీబీవీ విద్యార్థులు, హిందీలో రైమ్స్లో జ్యోతి, షార్ట్ స్టోరీ రీడింగ్ కాంపిటీషన్లో గీత చరితలు ఎంపికైనట్లు తెలిపారు.

## 100 శాతం సబ్సిడితో ఎస్సీ, ఎస్టీ ఇళ్లకు సౌర విద్యుత్ ప్యానల్

**- ఇలాంటి యుద్ద సమయాల్లో గ్యాస్పైనే అధార పడకుండా సౌర విద్యుత్పైనే ఆధార పడాలి**

అగళి, మార్చి 11 ప్రభాతవార్త

ప్రభుత్వం ప్రతి ఇంటికి సౌర విద్యుత్ ప్యానల్ బోర్డులను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. సౌర విద్యుత్ తయారీ వల్ల ఇంటిలో వారు తయారు చేసుకున్న విద్యుత్ను వారి ఇంటికి వాడుకుని మిగిలిన దానిని విద్యుత్శాఖకే అమ్ముకోవచ్చు.అలాటి వెసులుబాటును ప్రభుత్వం కల్పించింది. ఎస్సీ, ఎస్టీ గృహాలకు 100 శాతం సబ్సిడితో సౌర విద్యుత్ ప్యానల్ బోఓర్డులను ఏర్పాటు చయేడానికి ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు సౌకర్యం కల్పించడానికి సిద్దంగా ఉన్నారు. సౌర విద్యుత్ ప్యానల్ బోర్డు ఏర్పాటుకు 1.95లక్షలు ఖర్చు అయితే అందులో 78వేలను సబ్సిడిగా ప్రభుత్వం అందించనుంది. ప్రతి ఇంటికి సౌర విద్యుత్ ప్యానల్ బోర్డులు ఉంటే ఇరాన్, అమెరికా, ఇజ్రాయెల్ వంటి యుద్ద సమయాల్లో వారాల కొద్ది, నెలల కొద్ది యుద్దాలు జరిగితే వంటగ్యాస్ సమస్యఏర్పడుతుంది. ఇప్పటికే భారతదేశంలో ప్రముఖ నగరాల్లో గ్యాస్ సమస్య వల్ల పెద్ద పెద్ద హోటళ్లు మూతపడ్డాయి. కావున ఇలాంటి పరిస్థితి వస్తుందని ముందుగానే ఊహించి సౌర విద్యుత్ప్యానల్ బోర్డులను ఏర్పాటుచేసుకుంటే అటుగృహ అవసరాలతో పాటు విద్యుత్ స్టౌలను ఏర్పాటుచేసుకుని ఇంటిలోనే వంటవార్పు చేసుకోవచ్చు. అలాంటి అవకాశం ఉంటుంది కావున సౌర విద్యుత్ ఏర్పాటు ప్రతి ఇంటికి ఏర్పాటు చేయాలనే నిర్ణయం ప్రభుత్వం తీసుకుంది. ఇది హర్షించదగ్గ విషయం. ఈ ఏర్పాటును ఎప్పుడో ఏర్పాటు చేయాల్సి ఉన్నింది. ఇలాంటి సంక్షోభాలు ఎదురవుతాయని ఊహించి ప్రతి ఇంటికి వారే విద్యుత్ తయారు చేసుకునే విధంగా మంచి అవగాహన కల్పించి ప్రతి ఇంటికి సౌర విద్యుత్ ప్యానల్ బోర్డులను త్వరలోనే ఏర్పాటు చేసుకునే విధంగా ప్రభుత్వం మరింత చొరవ తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## ప్రజాసమస్యల పరిష్కారానికై గడపగడపకు సిపిఐ

**విరాళాలు ఇచ్చి ప్రజా పోరాటాలకు తోడ్పడండి**



గడపగడపకు వెళ్లిన సిపిఐ నాయకులు

పెనుకొండ మార్చి 11 ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కారానికి గడపగడపకు సిపిఐ కార్యక్రమాన్ని పెనుకొండ పట్టణంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాడుతున్న సిపిఐ పార్టీ నిర్వహణకు విరివిరిగా విరాళాలు ఇచ్చి తోడ్పడాలని ప్రజలను కోరారు. సిపిఐ నాయకులు ఇంటింటికి పోయి ప్రజా సమస్యలపై సిపిఐ పార్టీ చేస్తున్న పోరాటాలు అధికార కూటమి పార్టీ సూపర్ సిక్స్ లో భాగంగా ఇంటికి ఒక ఉద్యోగం ఇంట్లో ఎంతమంది ఆడపిల్లంటే అంతమందికి నెలకు 500 రూపాయలు చొప్పున ఇస్తామని చెప్పి గ్రామాల్లో మూడు సెంట్లు పట్టణాలలో రెండు సెంట్లు ఐదు లక్షల రూపాయలు ఇంటి నిర్మాణానికి ఇస్తామని చెప్పి ఏ ఒక్కటి కూడా అమలు చేయలేదని ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చుకోకుండా బిజెపి భజన చేస్తున్నారని ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటంచేసి 101 సంవత్సరాలు కాలములో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఎన్నో పోరాటాలు చేసి కార్మికుల కోసం కష్టజీవుల కోసం బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం పోరాటాల్లో చేస్తూ పేదలతో మమేకమైన ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ప్రజా పోరాటాలకు విరివిరిగా విరాళాలు ఇచ్చి సిపిఐని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ సత్యసాయి జిల్లా కార్యవర్గ సభ్యులు బాలస్వామి జిల్లా కౌన్సిల్ సభ్యుడు నార్సింపల్లి ఆంజనేయులు చేనేత జిల్లా నాయకులు శీలా నారాయణస్వామి, సత్య సాయి జిల్లా మహిళా సంఘం జిల్లా సహాయ కార్యదర్శి అంజనమ్మ ఆంజనేయులు అంజి తదితరులు పాల్గొన్నారు

## ఎన్ఎంఎస్ఎస్ స్కాలర్షిప్కు ఎంపికైన గుడిబండ విద్యార్థులు

గుడిబండ మార్చి 11 ప్రభాతవార్త



స్కాలర్షిప్ కు ఎంపికైన విద్యార్థులు

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8 వ తరగతి చదువుతున్న చరిత, జాహ్నవి,పావని అనే విద్యార్థులు ఎన్ఎంఎస్ఎస్ ఉపకార వేతనాలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ ఎన్ఎంఎస్ఎస్ స్కాలర్షిప్ కు ఎంపికవ్వడానికి కృషి చేసిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు.

## ఫోక్సో చట్టం పాఠ్యాంశంలో చేర్చాలి

**హిందూపురంనుంచి అమరావతివరకు సైకిలుయాత్ర చేపట్టిన మంజునాథ్**

ధర్మవరం, మార్చి11,ప్రభాతవార్త



అమరావతికి సైకిల్ యాత్రచేపట్టిన హిందూపురం వాసి

ఫోక్సో చట్టాన్ని పాఠ్యాంశంలో చేర్చాలన్న నినాదంతో హిందూపురంపట్టణానికి చెందిన మంజునాథ్ సైకిల్ యాత్రను చేపట్టారు. హిందూపురం నుంచి అమరావతివరకు సైకిల్ యాత్ర చేపట్టిన మం జునాథ్ బుధవారం ధర్మవరంకు చేరుకున్నాడు. ఈ సందర్భంగా మంజునాథ్ మాట్లాడుతూ... పోక్సో చట్టం వల్ల ఎలాంటి చర్యలు ఉంటాయి, వాటి వల్లనష్టం, ఖిఖిచట్టంఖి వల్ల అమ్మాయిలకు ఎలాంటి రక్షణ అన్నది పాఠ్యాంశంలో చేర్చితే విద్యార్థులు చెడు మార్గాల్లో వెళ్లకుండా ఉంటారన్నారు. అందుకే పోక్సో చట్టాన్ని పాఠ్యాంశంలో చేర్చాలనియాత్ర చేపట్టానన్నారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలై కేసుల్లో ఇరుక్కుంటున్నారన్నారు. విద్యార్థులు డ్రగ్స్ మీద కాదు చదువుమీద దృష్టి పెట్టాలని సూచించారు. చట్టం పాఠ్యాంశంగా చేర్చితే విద్యార్థి దశలోనే మంచి, చెడులు తెలుసుకుని చెడు మార్గానికి విద్యార్థులు దూరంగా ఉం టారన్నారు. అమ్మాయులను కాపాడుకుందాం.. చట్టాలను చదువుగా మార్చాలన్నారు. సైకిల్ యాత్రలో ప్రతి ఎమ్మెల్యే, మంత్రులు పాఠశాలలోని విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ సైకియాయాత్ర చేస్తున్నానన్నారు. అమ్మాయిని వేధిస్తే ఎలాంటి శిక్షణలు పడతాయో పాఠ్యాంశంలో చేర్చడం చాలా ముఖ్యమన్నారు. అమరావతికి చేరుకుని సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్కల్యాణ్ కలిసి పోక్సో చట్టాన్ని పాఠ్యాంశంగా చేర్చేందుకు కృషిచేయాలని విన్నవిస్తానన్నారు.

## 14,15సంవత్సరాల బాలికలకు హెచ్.పి.వి వ్యాక్సిన్ తప్పక ఇప్పించాలి

**-డాక్టర్ నిఖిత వెల్లడి**

శెట్టూరు, మార్చి 11 ప్రభాతవార్త



బాలికలకు వ్యాక్సిన్ వేస్తున్న వైద్యసిబ్బంది

గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిరోధం కోసం ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న హెచ్.పి.వి వ్యాక్సిన్ ను14 15సంవత్సరాల మధ్య వయసు కలిగిన బాలికలందరికీ తప్పనిసరిగా ఇప్పించాలని ప్రతి బాలికల తల్లిదండ్రులు బాధ్యత కలిగి తమబిడ్డలకు వ్యాక్సిన్ ఇప్పించాలని మండల వైద్యాధికారి డాక్టర్ నిఖిత తెలిపారు. మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో బుదవారం హెచ్.పి.వి వ్యాక్సిన్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో లాంఛనంగా ప్రారంభించి జిల్లా పరిషత్ పాఠశాల బాలికలకు11మందికి ఈ వ్యాక్సిన్ ను ఇప్పించారు. ఈ సందర్భంగావైద్యాధికారి డాక్టర్ నిఖిత మాట్లాడుతూ... హెచ్.పి.వి వ్యాక్సిన్ ఎంతో ఉపయోగ కరమైనదని దీనిని తీసుకోవడం వల్ల 95 శాతం వరకు గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ ను నిరోదించ వచ్చునని అన్నారు. ఈ వ్యాక్సిన్ పట్ల తల్లిదండ్రులకు ఎటువంటి అపోహ అవసరం లేదని ఎవరూ ఆందోళనకు గురికాకుండా మండలంలో ఉన్న1415సంవత్సరాల బాలికలు తప్పక ఈ వ్యాక్సిన్ ను వేయించుకోవాలని వైద్యాధికారి డాక్టర్ నిఖిత సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య స్నిబ్బది పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందు లో పాల్గొన్న మాజీ మంత్రి మాలగుండ్ల శంకరనారాయణ

**పరిగి మార్చి 11 (ప్రభాతవార్త ):** పరిగి మండల పరిధిలోని శాసనకోట మసీదు ఆవరణంలో పవిత్ర రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులకు స్థానిక ఎంపీటీసీ నాగజ్యోతి బాలాజీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి వైసిపి పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు మాలగుండ్ల శంకరనారాయణ హాజరై ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసారూ. ఈ కార్యక్రమంలో పెనుకొండ నగర పంచాయతీ చైర్మన్ ఉమర్ ఫారూఖ్ ఖాన్, వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

